క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

చౌటుప్పల్ : కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి అన్నారు. గురువారం మండలంలోని జైకేసారం, కొయ్యలగూడెం, పంతంగి గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలతో పాటు అనారోగ్యాలకు గురైన వారిని ఆయా గ్రామాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట తిరుపతి రవీందర్, బోయ రాంచంద్రం, నల్ల నరేందర్‌రెడ్డి, లందగిరి భీమయ్య, చెరుకు లింగస్వామి, ఆవుల ఏసుదాసు, వెంకటేశ్, రాజేందర్, మహేందర్, శ్రీను, లింగస్వామి, యాదగిరి, శంకర్‌రెడ్డి, రాజు, వెంకటేశం, అరుణ్, తదితరులు ఉన్నారు.

ఘనంగా డాక్టర్ దివాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని పద్మజ ఆస్పత్రి వైద్యుడు దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీనివాస్, భార్గవి, సత్యనారాయణ, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న మహేందర్ రెడ్డి

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఆలేటి రాజలక్ష్మికి మంజూరైన 2.5లక్షల ఎల్‌ఓసీ చెక్కును డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీకర్‌రెడ్డి, పల్లా వెంకటరెడ్డి, సత్యనారయణరెడ్డి, బొట్ల యాదయ్య, బీసు కృష్ణంరాజు, భరత్ పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్ల ఎన్నిక

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ శ్రీ రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా కందిగట్ల మాధవి, డైరెక్టర్లుగా ముక్కెర్ల మహేష్, దడిపల్లి వెంకన్న, యాస మాధవి, వెండి నర్సింహ, సింగిరెడ్డి శంకర్‌రెడ్డి, పులగం వెంకట్‌రెడ్డి, బర్ల కిరణ్‌రెడ్డి, పబ్బు నర్సయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంతటి నర్సయ్య, రైతు కో ఆర్డీనేటర్ సింగిరెడ్డి నర్సింహ రెడ్డి, ముక్కంల వీరయ్య, వల్లపు సైదులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో మదర్‌డెయిరీ పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా వడ్ల స్వామి, డైరక్టర్లుగా చౌడబోయిన కనకయ్య, వడ్ల ఉప్పలయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు, వడ్ల స్వామి, నరసయ్య, మహాలక్ష్మి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గుండెబోయిన సత్యనారాయణ, డైరెక్టర్లుగా ప్రమీల, గాలయ్యను ఎన్నుకున్నారు. సమావేశంలో మాధవరెడ్డి, శ్రీను, వెంకటయ్య, నాగమణి, బీరయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా జంగిలి నర్సింహ, డైరెక్టర్లుగా జంగిలి శ్రీశైలంయాదవ్, ఏనుగు వెంకట్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సోలిపురం అంజమ్మ, డైరెక్టర్లుగా పెసరికాయల జయమ్మ, నాయిని పుష్పమ్మ ఎన్నికయ్యారు.

గుండాల : మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామంలో మదర్ డెయిరీ ఎన్నికలు గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా కొండబోయిన శంకరయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కె.విక్రమ్‌మహేందర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మాసాయిపేట మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా గ్రామానికి చెందిన వంటేరు ఇంద్రసేనా రెడ్డి ఎన్నికయ్యారు. డైరెక్టర్‌లుగా బత్తి శంకర్ రెడ్డి, గొట్టిపర్తి మల్లేష్, గిరెడ్డి వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. కార్యక్రమంలో బండకింది క్రిష్ణ పాల్గొన్నారు.



యాదగిరిగుట్టరూరల్ : నియామక పత్రం అందుకుంటున్న ఇంద్రసేనారెడ్డి

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

- ఈద్గా, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు



భువనగిరి : ఈద్గాలో లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



భూదాన్‌పోచంపల్లి : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భువనగిరిటౌన్ : జిల్లావ్యాప్తంగా బక్రీద్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం పట్టణంలోని ఈద్గాల వద్ద ఈద్గా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భువనగిరి ఈద్గా వద్ద ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వేర్వేరుగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఈద్గా స్థలం మంజూరు, నిర్మాణం కోసం నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు.

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలకు మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు ఎండి బాబా, లతీఫ్, షరీఫ్, యూసుఫ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పర్వదిన వేడుకలను గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి ఖురాన్‌లోని ప్రవచనాలు, ఖుర్బానీ ఆవశ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో మదీనా మసీదు అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీంఅలీ, ఎం.ఏ షరీఫ్, మహ్మద్ ఆరీఫుల్లా, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అజ్జు, సయ్యద్ సాధిక్, ఎండీ జహంగీర్, ఎండీ రసూల్, షేక్ జహంగీర్, మోహిన్, సయ్యద్ ఏజాస్, అబ్దుల్ రహీం,అలిమోద్దీన్, నదీమ్, సయ్యద్ అబ్బాస్, జమీల్, హసన్, అక్బర్, వహీద్, జబ్బార్, షాహీద్, సోహైల్, ఫర్హాత్, గౌస్, రెయాన్, సాబేర్, అన్వర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, పీసీసీ ప్రదానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డిలు వేర్వేరుగా వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కే.జానిబాబు, బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, బోయ దేవేందర్, నల్ల నరేందర్‌రెడ్డి, ఎండీ.ఎజాస్‌పాష, వసీం, ఏసుదాను, భీమయ్య, చెరుకు లింగస్వామి, బొంగు రమేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా బక్రీద్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఏఎస్‌ఐ యాదగిరిలు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యాకూబ్, తయ్యబ్ అలీ, యూసూబ్, జాహంగీర్, ఉస్మాన్, అష్యు, బాబర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : మండలవ్యాప్తంగా గురువారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లింలు మహమ్మద్ రియాజ్,అదిల్ పాషా, షరీఫ్, సైదాని, అఫీజ్, షాబోద్దిన్, ముజాఫర్, వలీ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దల పేరిట దానధర్మాలు చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మాజీఎంపీపీ నీల దయాకర్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, నాయకులు పున్న జగన్మోహన్, బద్దుల రవి, పోతరాజు సాయి, నర్సింహ ఈద్గావద్ద ముస్లీం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా చైర్మన్ ఎండీ వాహెద్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఆమేర్, మీర్జా బషీర్‌బేగ్, ఎస్‌కే చాంద్, ఎండీ జమీరోద్దీన్, నాజర్, మాన్సూర్‌అలీ, ఇనాయతుల్లాబేగ్, అజీమొద్దిన్, ఎండీ అక్రం, అన్వర్‌బేగ్, అస్లాంబేగ్, ఖలీమొద్దిన్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇబ్రాయిల్, చాంద్‌పాషా, గోరేమియ్యా, యాకుబ్, సలీమ్, ఖలీల్, యూసుఫ్, బురాన్, యాకుబ్, శారిఫ్, మస్తాన్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..



మోత్కూరులో..

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని స్థానిక ఈద్గాలో గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ మజ్ఞత్ సలీం, ఎండీ ఎజాజ్, సలీంపాషా, ఇగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఖాజామియా, మజీద్, షాబోద్దిన్, సమీర్, హైమద్, మున్నీర్, యాకూబ్, అబ్బాస్, గుంషావళి, ఆజీ, కరీం,జహంగీర్‌పాషా, ఉస్మాన్, సలీం పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల, గూడూరు, జియాపల్లి, భట్టుగూడెం, జమీలాపేట తదితర గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలో, మసీదులలో ప్రార్థనలు చేశారు. ముస్లింలకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలి పారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కోఆప్షన్ సభ్యులు యాస లక్ష్మారెడ్డిలు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తొండల అనిల్‌కుమార్, యాస సుభాష్‌రెడ్డి, మహేష్, భరత్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగను గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ శంకర్, సర్పంచ్ బట్కీరు బీరప్ప మౌలాన పాష, బాబుఖాన్, సలీం, జహంగీర్, శానూర్, చాంద్‌పాష పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సంస్థాన్ నారాయణపురం, సర్వేల్, వావిళ్లపల్లి, జనగాం, గుడిమల్కాపురం తదితర గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు.

గుండాల : మండలంలో బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, షాబోద్దిన్, అన్వర్, కోఆప్షన్ సభ్యుడు షర్ఫోద్దిన్, సిరాజోద్దిన్, గౌస్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



రాజాపేటలో..



రామన్నపేట : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



మోటకొండూర్ : ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

యాదాద్రీశుడి సేవలో ప్రజాప్రతినిధులు, అధికారులు



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డికి లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఆలయ అధికారి

యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఢిల్లీ అడిషనల్ డీజీపీలు రాజేష్ ఖురానా, గరీమా భట్నాగర్, జాతీయ సంచార జాతుల అభివృద్ధి సంక్షేమ బోర్డు సభ్యుడు తురక నరసింహ, ప్రభుత్వ విప్ అరికపూడి గాంధీ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆచార్యులు వారికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలోని పీఏసీఎస్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రం, నూతనంగా నిర్మించిన ప్రహరీని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత, సర్పంచ్ చౌట వేణుగోపాల్, మార్కెట్, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ జి.గంగాదర్, పీఏసీఎస్ నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బాతరాజు సాయిలు, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, సీఈఓ ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు గురువారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బొమ్మలరామారం : పథకాలను వివరిస్తున్న హరిశంకర్ గౌడ్, నాయకులు



రామన్నపేట : వెల్లంకిలో కేంద్ర పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ప్రజలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, రవిశంకర్, డాక్టర్ పాండు, మురళీధర్ రెడ్డి, రమేష్, నర్సింహ, శ్రీనివాసచారి, నరేష్‌చారి, రాజ్‌కుమార్‌నాయక్, మహేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో పేదప్రజలకు మేలు జరుగుతుందని బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ మడూరి ప్రభాకర్‌రావ్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం మండలంలోని వెల్లంకిలో బీజేపీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు లింగస్వామి, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, శ్రీనివాస్, బాబురావు, మధు, శ్రవన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వీవర్ గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



గుర్తింపు కార్డులను అందజేస్తున్న తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : కేంద్రం ప్రభుత్వం చేనేత కార్మికులకు అందజేస్తున్న వీవర్ గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్ భవనంలో హైదరాబాద్‌లోని వీవర్ సర్వీస్‌సెంటర్, టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు పెహచాన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్డులున్న వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్‌సెంటర్ ప్రతినిధి వెంకటేశ్, టైఅండ్ డై అసోషియేషన్ ప్రధానకార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు భోగ విష్ణు, కర్నాటి నర్సింహ, ముస్కూరి నర్సింహ, గంజి బాలరాజు, సీత భవానీ, సీత లక్ష్మణ్, కుడికాల రాంనర్సింహ, కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గాయకుడు సాయిచంద్‌కు ఘన నివాళి



భువనగిరి : సాయిచంద్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఆలేరురూరల్ : సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

సాక్షి నెట్‌వర్క్ : గుండెపోటుతో మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతూ గురువారం మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత పాల్గొని నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు



భువనగిరి : శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వరస్వామి ఆలయంలో వ్రత పూజలు చేస్తున్న భక్తులు

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలో శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆజాద్‌రోడ్డులోని శ్రీరామ భక్త భజన మండలి శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాసాలు ఉన్నారు. కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ నిర్వాహకులు లక్ష్మణ్, సతీష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని శ్రీ మార్కండేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయాల్లో గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ని సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. కనుముకుల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అంకం యాదగిరి, బుచ్చిబాబు, పాండురంగ భజనమండలి అధ్యక్షుడు గుండు వెంకటేశం, భారత గిరివాసు, నోముల అశోక్, దోర్నాల శ్రీనాథ్, పండరీనాథ్, గుర్రం సత్యనారాయణ, చక్రాల నర్సింహ, లక్ష్మయ్య, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వా మి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి స్వా మి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుర్కపల్లి: తొలి ఏకదశి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. వాసాలమర్రిలోని రామచంద్రస్వామి దేవాలయంలో, ముల్కలపల్లి మల్లన దేవా లయం, మాధాపూర్‌లో అన్నదానం చేశారు.

రాజాపేట : మండవ్యాప్తంగా తొలి ఏకాదశి పండుగ పర్వదిన వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రామకృష్ణ సాయి మందిరంలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి చలివేదుల రామకృష్ణ శర్మ, బోగ జ్ఞానేందర్, సోమరాజు, నంగునూరి రాజు, సోమయ్య, బెజుగం నాగభూషణం, దీపక్, మహేందర్ గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో గురువారం తొలి ఏకాదశి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. గీతా పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, పూజారి గోపిచార్యులు, కొంపల్లి విజయానందం, లెంకల భిక్షపతి, లవనం నరేందర్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల పరిధిలోని పలు ఆలయాల్లో గురువారం తొలి ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు సర్వేల్, వావిళ్లపల్లి, జనగాం, గుడిమల్కాపురం, పుట్టపాక, గుజ్జ గ్రామాల్లోని ఆలయాల్లో గురువారం తొలి ఏకాదశి పూజలను నిర్వహించారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వయంభు స్వామివారికి అభిషేకం, అలంకరణ, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, హవన పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, మోహన బాబు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

గుండాల : రైతులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఏక కాలంలో మాఫీ చేస్తామన్న రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో క్వింటాల్‌కు 10 నుంచి 12కిలోల తరుగు పేరుతో కోత విధిస్తూ రైతులను దగా చేశారని ఆరోపించారు. రైతు బంధు భూస్వాములకు, పెట్టుబడిదారులకు ప్రయోజనం ఒరిగిందే తప్ప సామాన్య రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే నెపంతోనే 130 బీసీ కులాలు ఉంటే 14 కులాలకే రూ.లక్ష ఇస్తామనడం కులాల మధ్య చిచ్చు పెట్టడమేనని అన్నారు. గంధమల్ల ప్రాజెక్టుతో ఆలేరుకు సాగు నీరు తీసుకురావడంలో ఎమ్మెల్యే సునీత పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ జెడ్పీటీసీ విశాలాక్ష్మి, నాయకులు రామచంద్రయ్య, ఎ.యాదగిరి, అత్తి సత్తయ్య, అత్తి భాస్కర్ ప్రశాంత్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్ : ఈ నెల 30న నిర్వహించనున్న ప్రగతిశీల 8వ మహా సభలకు సంబంధించిన కరపత్రాన్ని మండలంలోని కాచారం గ్రామంలో గురువారం పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా సభలను జయప్ర దం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంచు ఆంజనేయులు, నరసింహులు, ఎల్లయ్య, మహేందర్, రాములు, బిక్షపతి, మాతయ్య, పోచయ్య, నరేందర్, ఐలయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ముందుకు సాగాలి

బీబీనగర్ : ముదిరాజ్‌లు ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం బలోపేతానికి కులస్తులు ఏకతాటిపై ఉండి పనిచేయాలని ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ముదిరాజ్‌ల సంఘం మండల అధ్యక్షుడిగా వెంకిర్యాల గ్రామానికి చెందిన సర్పంచ్ అరిగె సుదర్శన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెంట నర్సింహ, సంజయ్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, గోపాల్, గణేష్, శంకరయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

గేటు బహూకరణ

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటలోని ఈద్గాకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి గురువారం రూ.35 వేలు విలువ చేసే గేటును బహూకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నీలం పద్మ, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్‌రెడ్డి, వెంకటస్వామి, జైనొద్దీన్, ఏజాజ్, ఉప్పలయ్య, మజీద్ కమిటీ ప్రెసిడెంట్ హజ్మత్ సలీం తదితరులు పాల్గొన్నారు.